

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 24 | మే | 2025 | పేజీలు : 20


## స్థానిక సంస్థల ఎన్నికలకు
# సన్నద్ధం కావాలి

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహ సమావేశంలో మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, మే 23(మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మిగతా 2లో..





# పూజలు చేసి... పులకించిపోయి

ఒకపక్క వర్షం మరో పక్క పుష్కర స్నానం

9వ రోజు శుక్రవారం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

హంపి పీఠాధిపతులు

శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామిలు

వీఐపి ఘాట్ లో పుష్కర స్నానం

పుష్కర స్నానం ఆచరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: ఒకపక్క భారీ వర్షం మరోపక్క పుష్కర స్నానాలతో భక్తులు శుక్రవారం సరస్వతి మాతను కాళేశ్వర మిగతా 2లో..

## కాళేశ్వరం లో ఎడ్లబండ్ల సందడి

భక్తులకు కొత్త అనుభూతి

పుష్కరాల సందర్భంగా లబ్ధి పొందుతున్న రైతులు



6 లో

## మాతృత్వం ఒక వరం



6 లో

పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తతను తీసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య


బాల సదనం నుండి అమెరికాకు దత్తత

## కాలేశ్వరంలో భారీ వర్షం

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

చీకట్లో భక్తుల ఇబ్బందులు





## కాశీ పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తేశ్వరునికి హారతి

2 లో

వేదమంత్రోచ్ఛరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

తన్మయత్వం పొందిన భక్తులు

# పూజలు చేసి... పులకించిపోయి..



### వైభవోపేతంగా 9వ రోజు 'సరస్వతి నవరత్న మాలా హారతి'

### వర్షంలోనే కొనసాగిన హారతి కార్యక్రమం

### గొడుగులు పట్టుకొని వీక్షించిన భక్తులు

మొదటి పేజీ తరువాయి..

ముక్తేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేసి పులకించి పోయారు. తెల్లవారుజా





ము నుండి ప్రారంభమైన భక్తుల రాక రాత్రి వరకు కొనసాగింది. భారీ వర్షం వల్ల కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పటికీ భక్తుల కార్యక్రమాలు యధాతథంగా కొనసాగాయి. శుక్రవారం 9వ రోజు హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి లు విఐపి ఘాట్ లో పుష్కర స్నానం ఆచరించగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. రాత్రి నవరత్న మాల హారతి కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నవరత్న హారతి కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదం పొందారు. వర్షం కురుస్తున్నప్పటికీ హారతిని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు సరస్వతి





ఘాటుకు తరలివచ్చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాంస్కృతిక విలువలను, ధార్మిక పరంపరలను ఇలా ఉత్సవాల ద్వారా ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషమని తెలిపారు. సాయంత్రం వర్షం వచ్చినప్పటికి హారతి కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని సరస్వతి పుష్కరాలు జరుగనున్న 26వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



## కాశీ పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తేశ్వరునికి హారతి

### వేదమంత్రోచ్ఛరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

### తన్మయత్వం పొందిన భక్తులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్:కాశీ పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తేశ్వరునికి శుక్రవారం ఉదయం భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి నవరత్న మాలా హారతి ఉత్సవాల నేపథ్యంలో ఈ ప్రత్యేక హారతి కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు.హారతికి ముందు వేదఘోషల మధ్య స్వామి వారికి పూర్ణాహుతులతో హారతి సమర్పించారు. ఆలయ ప్రాంగణం పుణ్యవాతావరణంతో మార్మోగింది. కాశీ పండితులు ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం హారతి నిర్వహించి, భక్తులకు దివ్యానుభూతిని కలిగించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం పూజారులకు ఘన స్వాగతం పలికారు.ఈ హారతి కార్యక్రమం సరస్వతి నవరత్న మాలా ఉత్సవాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులు తనయత్వం పొందారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి..

పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అధిష్టానం సూచన మేరకు పార్టీ కోసం కష్టపడిన వారికే ఆ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని అన్నారు. అన్ని సామాజిక వర్గాల్లోనూ సమానత్వం చేస్తూ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ పునర్నిర్మాణంలో గతంలో ఎక్కువ కాలం పనిచేసిన వారు కొత్తవారికి స్వచ్ఛందంగా అవకాశాలు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా దీవించే విధంగా మన పనితీరు ఉండాలని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ వహించాలన్నారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసినట్లుగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేసి పార్టీని నిలబెట్టాలని కార్యకర్తలను కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు,



ఉపాధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులను ఎన్నుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ, మండల, బ్లాక్, అనుబంధ సంఘాలకు కార్యకర్తల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మక్సూద్ అలీ, మండల ఇంచార్జ్ సతీష్, మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, మాడుగుల గోపి, నాయకులు గజ్జల రమేష్, జక్కుల అనిల్, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, వల్లెపు మహేందర్, మాడుగుల సంపత్, పచ్చునూరి కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### సాంస్కృతిక వారసత్వానికి

# నిదర్శనం నవరత్న హారతి

### కాశీ పండితులను అభినందించిన కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: మన సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం నవరత్న హారతని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు . శుక్రవారం ఈఓ కార్యాలయంలో సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహిస్తున్న కాశీ పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సరస్వతి పుష్కరాలు ప్రారంభం నుండి ప్రతి రోజు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.గత ఎనిమిది రోజులుగా సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం విశేషంగా భక్తుల మన్ననలు పొందుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం, మే 23 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు హైదరాబాద్ లో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవళ్ల గురువయ్య వనజ దంపతులు గురువయ్య తల్లిదండ్రులైన దేవళ్ల సారమ్మ ఎల్లప్ప దంపతుల జ్ఞాపకార్థం శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా గురువయ్య కుటుంబ సభ్యుల పేరున ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట మే 23 మేజర్ న్యూస్ సూర్య : దుగ్గొండి మండలం ఈనాడు సీనియర్ రిపోర్టర్ బైగాని వీరస్వామి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఈరోజు ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ మార్కెట్ చైర్మన్,మాజీ ఎంపీపీ, ౘఅఇఖి చైర్మన్, మాజీ ఎంపిటిసి, మండల పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యవేక్షించేలా ఎస్ హెచ్ జీలకు బాధ్యతలు

### వర్ధన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

### నగర మేయర్ గుండు సుధారాణి

### అమృత్ మిత్ర 2.0 లో భాగంగా నగర పరిధి లో మూడు చెరువుల్లో అమలు

హనుమకొండ టౌన్, మే 23, మేజర్ న్యూస్ సూర్య: మొక్కలు నాటి పర్యవేక్షించేలా మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పగించనున్నట్లు వర్ధన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.శుక్రవారం వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని బట్టుపల్లి కోట చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సంయుక్తం గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా మేయర్ ఎమ్మెల్యే లు






మాట్లాడుతూ అమృత్ మిత్ర 2.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నగరంలోని మూడు చెరువులను మొక్కలు నాటి సంరక్షించే విధం గా ఎంపిక చేసిన నేపథ్యం లో 'విమెన్ ఫర్ ట్రీస్'లో భాగం గా చెరువును సందర్శించడం జరిగిందని తెలిపారు. నగరం లో చిన్న వడ్డేపల్లి చెరువు, రంగ సముద్రం చెరువు, బట్టు పల్లి కోట చెరువు లను ఎంపిక చేశారని ఒక్కో చెరువు పరిధి లో వేయి మొక్కల చొప్పున మొత్తం 3 వేల మొక్కలను స్వయం సహాయక బృంద మహిళలు నాటి సంరక్షించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న మొక్కలను నాటి సంవత్సర కాలం పాటు సంరక్షిస్తారని ఇందుకోసం ఎంపిక చేసిన మూడు ఎస్ హెచ్ జీ బృందాలకు కేంద్ర ప్రభుత్వం నెల వారిగా ఆర్థిక సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణలో మహిళలను భాగస్వాములను చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ,టి ఎం సి రమేష్ ,హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, ఎస్ హెచ్ జీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించాలి

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం. మే 23.మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల స్థాయి నుండి విద్య అబ్యాసంతోపాటు డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించాలినీ. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో నీ ఏటూరు నాగారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎంఈఓ కొయ్యడ మల్లయ్య గఅధ్యక్షతన ఉపాధ్యాయులకు డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలై మత్తులో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని. డ్రగ్స్ కు యువత విద్యార్థులు ఏ విధంగా బానిసలై మత్తుతో తమ జీవితం చిత్తు చేసుకుంటూన్న దానిపై డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా పోలీస్ శాఖ వారు ఉపాధ్యాయులకు స్పష్టంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవుతూ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం నుండి విద్యార్థి దశ నుండి విద్యాభ్యాసంతో పాటు కొంత సమయం దొరికినప్పుడల్లా తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దే వారు గురువులు తల్లిదండ్రుల తర్వాత ప్రత్యేకమైన గౌరవం స్థానం గురువుకే దక్కుతుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే విద్యాభ్యాసం విద్యార్థుల మెదడులో నాటుకొని పోతాయి కాబట్టి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టిన వారవుతామని విద్యార్థులు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తరగతి గదిలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారీ. ప్రైమరీ ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించాలి



## తొర్రూరు మున్సిపల్ కు నూతన వాహనాల కొనుగోలు

**మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్**

**మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్**

తొర్రూర్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య) : పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తొర్రూర్ మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు డంపింగ్ యార్డ్ నిర్వహణకు కచ్చా డ్రైన్ , నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎం ఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. సీనియర్ అసిస్టెంట్ రాజయ్య. పట్టాభి కనకరాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**ధాన్యం కొనుగోళ్లలో జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

కురవి మే 23,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం సిరోలు, కురవి, మహబూబాబాద్ మండలం కొత్తూరు, అయ్యగారి పల్లి, నేరడ, కురవి, మాదాపురం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన దాన్యం, ఇంకా రావాల్సిన దాన్యం, మిల్లులకు తరలించిన వివరాల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు.కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సంబంధిత సెంటర్ నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వర్షాలు పడే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాట్లను సెంటర్ నిర్వాహకులు రైతులకు





కల్పించాలని, రైతును కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు, గన్ని సంచులు, టార్పాలిన్సు, తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్న చోటకు వెంట వెంటనే పంపాలని తద్వారా ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని సూచించారు.హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ, లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు సంబంధిత క్లస్టర్ సిబ్బంది, అందరూ సమన్వయంతో ఉండాలన్నారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్శనలు చేసి ఎలాంటి జాప్యం లేకుండా వారం రోజుల లోపు జిల్లాలోని ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం చేరుకోవాలని ఆయన అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యముకు సంబంధించి రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి వారికి డబ్బులు వెంటనే పడే విధంగా వ్యవసాయ శాఖ సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు, విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్, తదితరులున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి

**విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు**

**ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

పాలకుర్తి మే 23 మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి,పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను



త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?



ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు.అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు.రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే



స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు.ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్చంద్ర,ఆర్ఐ రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో కల్తీ ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చేయడం జరిగిందని ,ధాన్యం కొనుగోళ్లు, రవాణాలో వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు.ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా,డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్య స్థానం లోనే ఉండాలని, ఇలాంటి విపత్తుకర సంఘటనలు వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా



ఉండాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం వాగులు, చెరువులు, వంకలు, తదితర ప్రదేశాలను సందర్శించాలని,గత వరదల నేపథ్యంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, వాతావరణ పరిస్థితుల కారణంగా ఏదైనా సహాయక చర్యలు అవసరం అయితే,,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 7995074803 లో సంప్రదించాలని ఆయన కోరారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు తాసిల్దారులు పనిచేయడం జరుగుతుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని, సూచించారు,వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రెండు మూడు రోజుల్లో జిల్లాలోని లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు, గత రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాల సూచన ఉన్నందున స్థానిక మండల అధికారులు రైతులకు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు, సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలుతీసుకుంటామని సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తామని అన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. పోలీస్ యంత్రాంగం కల్తీ ఎరువులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం కొనుగోలు, అన్ని అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని మండల కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, మే 23, మేజర్ న్యూస్ సూర్య: ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్1 ఈపాస్ మెషిన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. ‘ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగు తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది మరియు వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాలతో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 23, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. తహసి ల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓ లు సమన్వయంతో కార్యక్రమాలను విజయవం తం చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు సమావేశాన్ని నిర్వహించుకోవాలని, మండల ప్రత్యేకాధికారిని కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. గ్రామాలలో బడిబాట పై అవగాహన కార్యక్రమాలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుండి వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగుపరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత



పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈవోలు అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో మొబైల్ హెల్త్ క్యాంపు



కాలేశ్వరం మే 23 మేజర్ న్యూస్ సూర్య : కాళేశ్వరం సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని టిజిఎస్ఎసిఎస్ ఆదేశాలతో ములుగు దిశ ఆధ్వర్యంలో మాన్ ఎన్జీవో సహకారంతో మెబైల్ హెల్త్ క్యాంపులను ఈనెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు కాలేశ్వరం సరస్వతి పుష్కలాలలో భాగంగా ఐసిటిసి కౌన్సిలర్ వి. కుమారస్వామి ఆధ్వర్యం లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెబైల్ హెల్త్ కాంపులో 4 రకాల రక్త పక్షలను హెచ్ఐవి, స్పానిలీస్, స్త్రీ పిల్, హెపటైటిస్ బి 515 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవి , స్త్రీ పిల్ వ్యాధి గురించి అహగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు పాల్గొన్నారు.



## మాతృత్వం ఒక వరం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మీ 23 మేజర్ న్యూస్ సూర్య: మాతృత్వం ఒక వరం అని అందుకు చట్టబద్ధమైన దత్తత ప్రధాన మార్గమని , పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తతను తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు

## కాలేశ్వరంలో భారీ వర్షం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: శుక్రవారం రాత్రి కాళేశ్వరం లో భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భక్తులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ స్థలాల నుండి గుడి వెనుక వైపు రహదారి వెంట వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకపక్క భారీ వర్షం మరోపక్క విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కాళేశ్వరం పరిసర ప్రాంతాలు బురదమయమై ఇప్పటికే అధికార యంత్రాంగం సతమతమవుతుండగా శుక్రవారం రాత్రి వర్షం మరిన్ని ఇబ్బందులను తెచ్చిపెట్టింది. వర్షంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కూడా అధికార యంత్రాంగానికి సవాల్ గా మారింది విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తే తప్ప సరస్వతి ఘాట్ దర్శనానికి వెళ్లే పరిస్థితి భక్తులకు ఏర్పడుతుంది.

## కాళేశ్వరం లో ఎడ్లబండ్ల సందడి

### భక్తులకు కొత్త అనుభూతి

### పుష్కరాల సందర్భంగా లబ్ధి పొందుతున్న రైతులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: కాలేశ్వరం సరస్వతి పుష్కరాల్లో ఎడ్ల బండ్ల సందడి కనిపిస్తుంది. వివిధ వాహనాల్లో పార్కింగ్ స్థలాలకు చేరుకునే భక్తులు వర్షాలు పడడం వల్ల పార్కింగ్ స్థలాల నుండి వెళ్లే రోడ్లు బురదమయం కావడంతో ఎడ్లబండ్లను ఆశ్రయిస్తున్నారు. పట్టణాల నుండి లగ్జరీ కార్లలో వచ్చే భక్తులు ఎడ్లబండ్లపై ప్రయాణం చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎడ్లబండ్లపై వెళ్లే భక్తులు ఒక్కొక్కరు రూపాయలు 50 చెల్లిస్తున్నారు. దీంతో పుష్కరాల సందర్భంగా రైతులు లబ్ధి పొందుతున్నారు.

### రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన

# సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మే 23, మేజర్ న్యూస్ సూర్య: రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవిలు పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్లతోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్లతోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖ అందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహవంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాలనుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్రస్థాయిలో



సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు.తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించ వచ్చునని,మార్కెట్ లో డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.పంట వైవిధ్యీకరణ పంటలురైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు.మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూనీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ మరియు స్పింక్లర్లు, పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తే ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్ స్టోరేజ్లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటు చేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ ,జ్యోతి, తరుణ్ ,అరుణ, తిరుపతిలతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయండి

### సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి

### మున్సిపల్ కమిషనర్లు అధికారులతో

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



వరంగల్ టౌన్, మే 23, మేజర్ న్యూస్ సూర్య: వంద రోజుల ప్రణాళికను పక్కా గా అమలు చేయాలని సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి అన్నారు.శుక్రవారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వందరోజుల ప్రణాళిక అమలు తీరుపై హైదరాబాదు నుండి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సిడిఎంఏ పాల్గొని సమర్థవంతంగా అమలు చేయుటకు పలు సూచనలు చేశారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిఎంఏ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అమలు చేయనున్న వంద రకాల సేవలు ప్రజలకు చేరువ చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్లలో ఎవరినైనా బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నట్లయితే వారితో సూచించిన కార్యక్రమాల పై విస్తృత ప్రచారాన్ని కల్పించాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడడం అమృత్ మిత్ర పథకంలో భాగంగా మెప్మా సిబ్బంది పార్కులతో పాటు జంక్షన్ ను గుర్తించడం, భువన్ ద్వారా నమోదు చేసిన ప్రాపర్టీస్ ను తనిఖీ చేయడం ,ఎకో ఫ్రెండ్లీ సేవలు అందించడం ,వాల్ పెయింటింగ్స్ , సౌండ్ స్పీకర్ లు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ పథకాలకు విస్తృతం గా ప్రచారం కల్పించడం , సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించడం ఎన్జీవోలు మెప్మా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి సూచించిన వంద రకాల కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సిడిఎంఏ సూచించారు. కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,హెచ్ ఓ రమేష్ , ఈ ఈ లు రవికుమార్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**పరకాల పట్టణంలో 1కోటి 50 లక్షలతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపడుతున్నాం**

**యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలు అందించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**

**పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన**



పరకాల, మే 23, మేజర్ న్యూస్ సూర్య: రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. తలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు తలసేమియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**పరకాల పట్టణంలో కోటిన్నర లక్షలతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం; ఎమ్మెల్యే రేవూరి**






పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని తెలిపారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి అనేది ఓ పవిత్ర బంధం

**వివాహ మహోత్సవాలకు హాజరైన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

తొర్రూర్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య): పెళ్లి అనేది ఓ పవిత్ర బంధం అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం ఫత్తేపురం కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాలులో నిర్వహించబడిన వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం







సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెంపొందించాలని, భావిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఆమె అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా కొనసాగించడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, నాయకులు హరీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పాలనా అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మే 23, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎంహెచ్ఓ సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,23,మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎస్పీ. సుధీర్ రాంనాథ్ కేకన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ఈ నెల 25వ



తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి జిల్లా లో( 152) మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించార్ను.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు



చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, కలెక్టరేట్ ఏ.వో పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరిండెంట్ వినోద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరానికి పెరిగిన భక్తుల రద్దీ

### ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించిన కలెక్టర్, ఎస్పీ

### భారీ వర్షాలతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

### ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాలకు శుక్రవారం ఉదయం నుండి భక్తుల రద్దీ పెరిగింది. ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ కొన్నిచోట్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణపైనే ప్రత్యేక దృష్టి సారించారు. సరస్వతి ఘాట్, సరస్వతి నవరత్న మాలా హారతి, ఇతర ప్రధాన పుష్కర స్నాన ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ,





ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారాఅని అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యాల కోసం అందుబాటులో ఉన్న ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పుష్కర స్నానాలను భక్తులు ఆచరిస్తుండగా వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కార్యక్రమాలు సాగుతున్నాయో అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు పుష్కరాలు అత్యంత కీలకమని, భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతుండటంతో సదుపాయాల కల్పనలో అధికారులు మరింత నిమగ్నమై ఉండాలని ఆదేశించారు.అలాగే ఘాట్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, వ్యర్థాలను తక్షణమే తొలగించే విధంగా పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాల్లో భక్తుల సేవలో పోలీసులు

కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం పుష్కరాల్లో పోలీసులు తమ వంతు సేవలు అందిస్తున్నారు.సరస్వతి పుష్కరాల్లో 9 రోజు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం సరస్వతీ ఘాట్ వద్ద నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న వృద్ధురాలిని నది తీరం నుంచి ప్లాస్టిక్ కుర్చీ సహాయంతో మోస్తూ పుష్కర ఘాట్ మెట్లు ఎక్కించిన పోలీసులు. ఈ సందర్భంగా భక్తులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట,23 మే,మేజర్ న్యూస్ సూర్య : దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామం బీసీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోర్కటి నర్సయ్య – ప్రేమలత గార్ల కుమార్తె శ్రీలత –అజయ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్, నియోజకవర్గ యూత్ కన్వీనర్,మాజీ ఎంపీపీ, మాజీ ఎంపిటిసి, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పిఏసిఎస్ చైర్మన్ మృతి



చెన్నారావుపేట, మే 23 , మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి (55) శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా అస్వస్థకు గురి కావడంతో కుటుంబీకులు హనుమకొండ సమీపంలో అజారా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన అంతక్రియలను స్వగ్రామమైన నెక్కొండ మండల పరిధిలోని ముదిగొండలో నిర్వహించినట్లు తెలిపారు.

# చాప కింద నీరులా గుట్కా విక్రయాలు

### బానిసలవుతున్న ప్రజలు ...అమలు కాని నిషేధం పట్టించుకోని అధికారులు

చెన్నారావుపేట, మే 23 , మేజర్ న్యూస్ సూర్య : ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే గుట్క వంటి వాటిని నిషేధించిన అది మార్కెట్లో విడివిడిగా దొరుకుతూనే ఉన్నాయి, ఇవి అత్యధికంగా మహారాష్ట్ర, హైదరాబాదులో నుంచే సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, ఉమ్మడి జిల్లా నుండి మండలం వరకు సరఫరా చేస్తూ వ్యాపారులు గుట్క ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి..

ఆహార భద్రత చట్టం కింద గత ప్రభుత్వాలు గుట్కాలు, కైనీలు నిషేధిస్తూ జీవో జారీ చేసింది, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ప్రభుత్వం గుట్కాల పైన నిషేధం విధించినప్పటికీ గ్రామాలలో ఉన్న కిరణా షాపుల నిర్వాహకులు పట్టణంలోని వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా గుట్కాలను విక్రయిస్తున్నారు పిల్లలనుంచి మొదలుకొని యువకులు, వృద్ధుల వరకు గుట్కాలకు బానిసలవుతున్నారు. కొన్ని గ్రామాల్లో మహిళలు సైతం గుట్కాలకు ఆకర్శి తులవుతున్నారు. ఇదే అదనుగా భావించిన గుట్కా సిండికేట్ వ్యాపారులు మూడు గుట్కాలు, ఆరు అంబార్లు అన్నచందగా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుట్కాలు అంబర్లు యదేచ్చగా అమ్ముతున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### నిషేధంపై ప్రచారం శూన్యం..

ప్రభుత్వ నిషేధించిన పొగాకు ఉత్పత్తులను అరికట్టడంలో సంబంధిత అధికార యంత్రం పట్టించుకోవడం లేదు, దీని గురించి ప్రచారం కాకుండా పోయింది. ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచారం చేయకపోవడంతో విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### యదేచ్చగా అమ్మకాలు

ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలతో పాటు మండలాలు మారుమూల గ్రామాలలో సైతం గుట్కాలు, అంబర్లు యదేచ్చగా అమ్ముతున్నారు. పట్టణంతోపాటు మండల కేంద్రాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేసుకుని పలు ప్రాంతాలలోకి గుట్కా సరఫరా అవుతుంది, ప్రధానంగా పాన్ షాప్ లలో, యెదవచ్చాగా గుట్కాలు అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, వాటిపై దాడులు చేస్తున్న ప్రజలకు ఇంకా నిషేధ వస్తువులు విరివిగా దొరుకుతూనే ఉన్నాయి, పిల్లలు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గుట్కా నివారణ పై అధికారులు అవగాహన



కార్యక్రమాలు నిర్వహించాలని. సరఫరా చేస్తున్నా వారిపై దాడులు చేసి పూర్తిస్థాయిలో అరికట్టాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

### అధికారులు చర్యలు తీసుకోవాలి సిపిఎం మండల నాయకులు జన్ను రమేష్



ప్రభుత్వం నిషేధించినప్పటికీ మార్కెట్లో విచ్చలవిడిగా లభించే గుట్కా విక్రయాలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి. వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా మండలంలోని పలు ప్రాంతాలను కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని హోల్ సేల్ దుకాణాల్లో పాన్ షాపులలో భారీ మొత్తంలో గుట్కాలను విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు విక్రయాలను అరికట్టాలి...

### క్యాన్సర్ కు కారణం గుట్కా... బాధితుడు ఆకులపల్లి అశోక్



గుట్కా, అంబర్ నమలడం ద్వారా నోటి క్యాన్సర్ కు దారితీస్తుంది, ప్రమాదకరమైన గుట్కకు వ్యాసనమై ప్రాణాలపైకి తెచ్చుకొని జీవితం చిన్న భిన్నం చేసుకున్నాను. యువకులు మద్యపానానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని వేడుకుంటున్నాను.

# రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

### అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం

### లారీల కొరత లేకుండా ధాన్యాన్ని వెంటనే తరలించాలి

### టార్ఫాలిన్లు అందించి ధాన్యం తడవకుండా చూడాలని ఆదేశించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం మే 23 మేజర్ న్యూస్ సూర్య: వరి రైతులు అదర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి నియోజకవర్గంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి , భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ కొంతమంది రైతులు లారీలు సమయానికి రాక కల్లాలోనే వరి ధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సివిల్ సప్లై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో మాట్లాడారు. అనంతరం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు డీఎస్వో శ్రీనాథ్, డీమ్ సివిల్ సప్లై రాములు, డీసీవో వాల్యానాయక్ లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో ధాన్యం తడవకుండా టార్ఫాలిన్లు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు సన్న వడ్లను దింపుకునేలా



చూడాలని కోరారు. అదేవిధంగా, లారీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణపురం సొసైటీ అధ్యక్షులు కన్నెబోయిన కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల భవితకు బాటలు వేయాలి

### విద్య బోధన పటిష్టం చేయడానికి శిక్షణ

### విద్యార్థి భవిష్యత్కు ప్రాథమిక విద్య కీలకం

### జిల్లా అకాడమిక్ మానిటరీ అధికారి సృజన్ తేజ



వర్ధన్నపేట మే 23 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థుల భవితకు బాటలు వేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని ఏ ఎం ఓ సృజన్ తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యుల విద్యాబోధన పటిష్టం చేయడం కోసమే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మార్చగలరన్నారు. బోధన నైపుణ్యాలు మెరుగుపడితే పఠన లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచన, సామర్థ్యాలు, విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అవలంభించాలన్నారు. విద్యార్థి భవిష్యత్కు ప్రాథ మిక విద్య కీలకమని, విద్యార్థికి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రి యలు చేయడం, పరిసరాలపై అవగాహన క ల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్లు చెప్పిన విషయాలను, మెళకువలను శ్రద్ధగా విని మీ మీ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కగా బోధించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ శిక్షణలో ప్రతీ ఉపాధ్యా యుడు చర్చలో పాల్గొని తమకున్న సందేహా లను నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తు న్న వసతులను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు నాయకత్వ లక్ష ణాలను పెంపొందించుకుని ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. మెరుగైన బోధనను ఆయా సబ్జెక్టులలో అందించడానికి ఈ ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణితం, జీవ, సాంఘిక శాస్త్రాలతో పాటు ఆంగ్ల భాషను బోధించే ఉపాధ్యాయులకు ఈ శిక్షణను నిర్వహి స్తున్నట్లు చెప్పారు. పాఠ్య ప్రణాళిక, విద్యా ప్రమాణాలు, బోధనా సోపానా లు, అభ్యసన ఫలితాలు, కరికులం విధానాలపై అవగాహన కలిగించడంతో పాటు పరీక్షా విధానాలైన నిరంతర సమగ్ర మూల్యాంకనం, సంగ్రహనాత్మక మూల్యాంకనాలపై అందులోని సోపానాలు వృత్యంతర శిక్షణపై స్పష్టమైన అవగాహనను కలిగించే లక్ష్యంతో శిక్షణను చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఆలోచనా నైపుణ్యం, సమస్యల సాధన, కృత్యాల భావనను మరింత లోతుగా, విస్తృతంగా నేర్పించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ఇది మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ అని , మరోసారి రెండో విడత శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మామునూరు శ్రీధర్, మండల ఆర్పీలు సదానందం, పరిపూర్ణాచారి, చరణ్, శివకుమార్, రమాదేవి, ప్రసూన, మహేష్ నాయక్, నరసింహ రాములు, అన్ని ప్రాథమిక పాఠశాల ఎస్జీటీలు హాజరయ్యారు. ఎమ్మార్పీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా స్నానమాచరించిన

### ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



మేజర్ న్యూస్ సూర్య (నర్సంపేట ) :వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేడు దక్షిణ భారతదేశ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించారు.నదీ తీరాన దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు.దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వాదహించారు.2

# రెడ్ క్రాస్ సహకారంతో గొత్తి కొయ గుంపుకు దుప్పట్లు పరదాల పంపిణీ చేసిన పోలీసులు

### విద్యపై దృష్టి పెట్టి అసాంఘిక కార్యక్రమాల కు దూరంగా ఉండాలని ములుగు సిఐ దారం సురేష్ పిలుపు



ములుగు, సూర్య ప్రతినిధి మే 24 (మేజర్ న్యూస్) : జిల్లాలోని జగ్గనగూడెం శివారులో ఉన్న బోడ రామయ్య గడ్డ గుత్తి కోయా గుంపులో గురువారం శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా రెడ్ క్రాస్ వారి సహకారంతో గుంపులో ఉన్న వారికి వర్షాకాలం నుండి రక్షణ కొరకు పరదాలతో పాటు దుప్పట్లు, నిత్యవసర సరుకులు ఉన్న 25 కిట్టు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ములుగు సిఐ దారం సురేష్ మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని, కొత్తగా ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని, సంఘ విద్రోహక శక్తులకు సహకరించకుండా విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు స్టేషన్ హౌస్ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుప్పట్ల పంపిణీకి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిల్లా వైద్యశాఖ అధికారి అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, రమేష్ లకు ములుగు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.



# ధాన్యం తరలింపు ప్రక్రియలో ప్రభుత్వం విఫలం

### ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం తరలించాలి

### రైతులు ఇబ్బందులు పడుతున్నా స్పందించని నియోజకవర్గ ఎమ్మెల్యే

### స్వంత మండలంలో పరిస్థితి అధ్వానం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం,రూరల్ మే 23 మేజర్ న్యూస్: ధాన్యం తరలింపు ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూఅకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తుందనీ ప్రశ్నించారు గణపురం మండలం గాంధీనగర్ గ్రామ రైతుల పరిస్థితి మాత్రమే కాదని దాదాపు రాష్ట్రమంతా ఇదే దుస్థితి దాపురించిందనిమూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతుల పరిస్థితి ఉందన్నారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని విమర్శించారు స్వంత మండలం అని గొప్పలు చెప్పుకునే స్థానిక శాసనసభ్యులు కొనుగోల కేంద్రాల్లో కాంటాలు అయి 4,5 రోజుల నుండి ధాన్య బస్తాలు కల్లాలో ఉన్న వాటిని మిల్లు లకు తరలించంచడానికి కావాల్సిన ట్రాన్స్ పోర్ట్ లారీలను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా కాంటాలు పూర్తి చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి రమేష్, ఉపాధ్యక్షుడు రాము , నాయకులు బొట్ల స్వామి, రవి, వాజిత్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2 నుండి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# స్లాట్ బుకింగ్ అమలు



### స్లాట్ బుకింగ్ విధానంలో త్వరితగతిన దస్తావేజు రిజిస్ట్రేషన్స్

### జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్

### పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా రిజిస్ట్రార్

పరకాల, మే 23, మేజర్ న్యూస్ సూర్య : జూన్ 2 నండి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో స్లాట్ బుకింగ్ అమలవుతుందని జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్ తెలిపారు. శుక్రవారం పరకాల రిజిస్ట్రార్ కార్యాల యాన్ని జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్ సందర్శించారు. నూతన కా ర్యాల యంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను పరిశీలించారు. ప్రజలకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసి పరకాల సబ్ రిజిస్ట్రా ర్ సుజన్ కుమార్ ను అభినందిం చారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ విధి విధానాల గురించి, బుకింగ్ సమయంలో జాగ్రత్తల గురించి దస్తావేజు లేకర్లకు, ప్రజలకు వివరించారు. ప్రజలకు ఉన్న సందేహాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్ మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ విధానం లో ప్రజలు గంటల తరబడి కార్యాలయం ఎదుట



వేచి ఉండకుండా త్వరితగతిన దస్తావేజు రిజిస్ట్రేషన్స్ జరుగుతాయని తెలిపారు. సమావేశంలో పరకాల సబ్ రిజిస్ట్రార్ డి. సుజన్ కుమార్, కార్యాలయ సిబ్బంది, దస్తావేజులేఖర్లు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

### జీలుగ విత్తనాలు చల్లితే పంటకు మేలు

### మండల వ్యవసాయ అధికారి - హరిప్రసాద్ బాబు

గీసుగొండ మే23 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఊకల్ సొసైటీలో సబ్సిడీపై 50 క్వింటాల్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు.మరో 200 క్వింటాళ్లు వారం పది రోజుల్లో రానున్నయని,రైతలు తమ క్లస్టర్ ఏ.ఈ.ఓ వద్ద భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ బుక్కు,ఆధార్ కార్డు,రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ అందజేసి పర్మిట్ పొందాలని తెలిపారు.పర్మిట్ నెంబర్ ని జీలుగ విత్తనాల అమ్మకపు కేంద్రమైన ఊకల్ సొసైటీలో చూపించి అక్కడ సబ్సిడీ ధర అయిన రూపాయలు 2137=50 (30 కిలోల బ్యాగ్ కు)చెల్లించి జీలగ విత్తనాలను కొనుగోలు చేయొచ్చని పేర్కొన్నారు.ఇట్టి విత్తనం ఎకరాకి 12 కిలోలు సరిపోతుందని,30 కిలోల విత్తన సంచి రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు.పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగు విత్తనాలు ఈ తొలకరి వర్షాలకు విత్తుకొని పూత దశకు ముందు భూమిలో కలియదున్ని సూపర్ చల్లితే ఖరీఫ్ పంటలకు ఎంతో మేలు జరాగుతుందన్నారు.భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఇది ఆహారంగా ఉపయోగపడి అవి అభివృద్ధి చెందడానికి, నత్రజని ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవడానికి,భూ భౌతిక స్థితి మెరుగుపడి నాణ్యమైన దిగుబడులు రావడానికి అవకాశం ఉంటుందని,ఈ అవకాశాన్ని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సొసైటీ చైర్మన్ బి.రమేష్, సీఈవో రమేష్, కౌంటర్ ఇంచార్జి సాంబశివరావు ఏ.ఈ.ఓ లు రైతులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



కమలాపూర్ మే 23 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, ఎరువులకు సంబంధించిన షాపులను, గోదాముల న్నింటిని, షాపులకు పురుగుమందులు సరఫరా చేసే సంబంధిత కంపెనీ ఇచ్చే ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ మొదలైన వాటిని వ్యవసాయ సంబంధిత అధికారులతో కలిసి కమలాపూర్ సీఐ హరికృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన పెస్టిసైడ్స్ కానీ ఎరువులు కానీ ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని, రైతులకు సీడ్ విత్తనాలు విక్రయించే షాపు యజమానులు అవి సరైనవో కావో ముందుగానే పరిశీలించుకుని రైతులకు మంచి విత్తనాలు మాత్రమే అందించాలన్నారు. ఒకవేళ నకిలీ విత్తనాలు విక్రయిస్తే మాత్రం షాపు యజమాని పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో గన్ని సంచులలో విత్తనాలు తీసుకొచ్చి అమ్మే వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సర్టిఫైడ్ షాపుల్లోనే రైతులంతా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని దానిని భద్రంగా దాచి పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాత్రమే షాపులను నిర్వహించాలని యజమానులకు హితవు పలికారు. షాపు యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే రైతులు పోలీస్ స్టేషన్లో నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లుగాని కాలం చెల్లిన పురుగుమందులు, ఎరువులు అమ్మినట్లు నిర్ధారణ అయితే షాపును సీజ్ చేసి సంబంధిత షాపు యజమానులపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, ఎరువులకు సంబంధించిన షాపు యజమానులను హెచ్చరించారు.



## గ్రంధాలయ నూతన భవన ప్రారంభానికి తాత్సారం

### నిర్మాణం పూర్తయినా పాత భవనమే దిక్కా..?

మల్హార్, మే 23 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఎస్టీ వెల్ఫేర్ స్పెషల్ గ్రాంట్ నిధులు రూ 25 లక్షలతో ప్రభుత్వం గ్రంధాలయ కొత్త భవన నిర్మాణానికి నిధులు కేటాయించింది. భవన నిర్మాణం సైతం పూర్తయి ఏడాది గడిచినా ప్రారంభానికి తాత్సారం జరుగుతోంది. మండల పరిషత్ కార్యాలయంతో పాటు , రెవెన్యూ, పిహెచ్సి, నూతన గ్రామ పంచాయతీ, జూనియర్ కళాశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, గిరిజన సంక్షేమ వసతి గృహ భవనాలకు సమీపంలో నిర్మించిన ఈ నూతన గ్రంధాలయం భవనం ప్రారంభిస్తే ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి, ఇటు జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని పలువురు భావిస్తున్నారు. నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా ప్రారంభించక పోవడం మూలంగా విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో జ్ఞానసాముపార్థనకు అందుబాటులో లేకుండా పోతున్నాయని పలువురు తెలుపుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న నూతన గ్రంధాలయ భవనం ప్రారంబిస్తే ఎంతో ఉపయోగకరంగా అందరికీ అందుబాటులో ఉంటుందని పలువురు విద్యార్థులు, పాఠకులు కోరుతున్నారు. ప్రభుత్వం సదుద్దేశంతో నిధులు కేటాయించి నిర్మించిన నూతన గ్రంధాలయ భవనం ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు

### ఏవో వినయ్ కుమార్



నర్సింహులపేట మే 23 సూర్య మేజర్ న్యూస్. సబ్సిడీపై జీలుగు విత్తనాలు ఏవో వినయ్ కుమార్. మండలంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, నర్సింహుల పేట మరియు ఆగ్రో సేవ కేంద్రం, జయపురం నందు సబ్సిడీపై జీలుగు విత్తనాలు లభిస్తున్నాయని ఏమో అన్నారు. 30 కేజీల బస్తా 2137 రూపాయలకు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులును సంప్రదించగలరని రైతులను కోరారు. ప్రతి రైతు పచ్చి రొట్టె వేయడం వల్ల పూసారం పెరిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం నరసింహారెడ్డి, ఏ ఈ ఓ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమంలో పుష్కర సంబరం

**సరస్వతి పుష్కర ఘాటు వద్ద భక్తుల పుణ్యస్నానాలు**

**క్యూ లైన్ లో స్వామివారి దర్శనం**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసిన అధికారులు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 23 మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం త్రివేణి సంగమంలో తొమ్మిదో రోజు పుష్కర సంబరాలు కొనసాగాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సాంప్రదాయ బద్ధంగా సరస్వతి పుష్కర ఘాట్ కు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం పెద్దలకు పిండ ప్రధానం చేసి న అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని పులకించిపోయారు శుక్రవారం భారీ వర్షం కురిసినప్పటికీ భక్తులు తమ కార్యక్రమాలను పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు.




























## మరిపెడలో మున్సిపల్ కోర్ట్ ఏర్పాటు చేయాలి: సిపిఐ డిమాండ్




మరిపెడ,మే 23,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడలో మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని మరిపెడ మండల సిపిఐ కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఐ మరిపెడ బంగ్లా టౌన్ 5వ మహాసభ జరగగా సభలో రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మరిపెడను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులపై వేసే టాక్సీలను తగ్గించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంత పేదలకు వర్తింపచేయాలన్నారు. పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. ఈనెల 25న సిపిఐ మండల ఏడవ మహాసభ బంగ్లాలో ఉంటుందని ఈ సభకు జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,మల్లెపాక యాకన్న, అంజి,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం




జనగామ టౌన్ మే 23మేజర్ న్యూస్ (సూర్య):–జనగామ పట్టణానికి చెందిన మేడిపల్లి కళ్యాణ్ జయంతి సందర్భంగా వారి అన్న మేడిపల్లి కార్తిక్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన తమ్ముడిని స్మరించుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ మేడిపల్లి కళ్యాణ్ చేంజ్ సందర్భంగా అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత పెద్ద ఎత్తున పుట్టినరోజు పెళ్లిరోజు మరియు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వం అని చాటుకుంటున్నారని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో వారి స్నేహితులు కార్తీక్, సోపాల్, విజయ్ం, పవన్, లింగం,చింటూ,శ్రీకాంత్,జంపి,అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్,మహమ్మద్ ఆఫ్రోజ్, మహమ్మద్ యాకూబ్,మరియు తదితరులు పాల్గొన్నారు....

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి




### సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యల శాశ్వత పరిష్కారం కు మార్గం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి

పాలకుర్తి మే 23 మేజర్ న్యూస్ (సూర్య)హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ నాయకత్వంలో 2005లో ఏర్పడిన జాతీయ వ్యవసాయ కమిషన్ నివేదిక పరిగణంలోకి తీసుకొని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయం చేయాలని సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యకు శాశ్వత మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రెండో రోజు క్లాస్కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా కనకా రెడ్డి పార్టీ నిర్మాణం క్లాస్ బోధించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర జిల్లా కమిటీ సభ్యులు బి చందు నాయక్ బోధించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006లో నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి 20 సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణంలోకి తీసుకొని పంటల ధరలు నిర్ణయం చేయాలని కేంద్ర ప్రభుత్వం భూమి కౌలు కుటుంబ సభ్యుల శ్రమ పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి ధరలు నిర్ణయం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ధరలు నిర్ణయం చేస్తామని రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అమలు చేయనున్న భూభారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో గతంలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలన్నారులిరైతులకు సరఫరా చేసే విత్తనాలు కల్తీ విత్తనాలను అరికట్టాలని. ప్రైవేటు విద్యాసంస్థలు అధిక పీజులను అరికట్టి. ప్రభుత్వ స్కూల్స్ లో సరైన సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, నాయిని శ్రీను, కోడగాని మల్లేష్, బి కుమార్, తోటకూరి శాంతమ్మ, బచ్చుశ్రీలత, కందుల స్వప్న, గడ్డి వెంకటమ్మ, తోటరాజు, జక్కుల శోభన్ బాబు, గోగుల సోమ నరసయ్య, బిక్షపతి, ఐలయ్య, కొనకటి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో ఆదాయం వచ్చే పంటలను సాగు చేసుకోవాలి....



గార్ల, మే 23 మేజర్ న్యూస్ (సూర్య ):– రైతులు మార్కెట్లో ఆదాయం వచ్చే పంటలను సాగు చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి రామారావు,అధ్యక్షతన "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ, రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వలన సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు విచక్షణారహితంగా వాడటం వలన భూసారం దెబ్బతిని నేలలు చౌడుబారటం వలన పంటలకు అననుకూలంగా మారుతుందని తెలిపారు. రసాయన ఎరువుల బదులుగా సేంద్రియ పద్ధతులు పశువుల పెంట, పచ్చి రొట్ట విత్తనాలను సాగు చేసి కలియ దున్నడం వలన భూసారం పెరగడంతో పాటు, నేల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. పంటలకు యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులను సిఫారసు మేరకే వినియోగించాలని, వాటికి బదులుగా పచ్చి రొట్ట విత్తనాలు అయినా జీలుగు, జనుములు,పిల్లి పెసర, బొబ్బెర,అలసంద పంటలు తొలకరి చినుకులు పడగానే లోతు దుక్కులు చేసుకొని వేసుకొవాలని, వాటిని పూత దశలో భూమిలో కలియదున్నాలని అన్నారు. భూసార పరీక్షలు, యూరియా వాడకం, ఎరువుల వాడకం తగ్గించడం, చీడపీడల నివారణ మార్గాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, యాంత్రీకరణ, సమీకృత, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు



అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని మూస పద్ధతులు వదిలి లాభసాటి పంటల సాగు అలవాటుపరుచుకోవాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్ రావు, టెక్నికల్ ఏవో రాజు, ఏఈఓలు మేఘన, రాజ్యలక్ష్మి, పూజిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్



శాయంపేట, మే 23, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పులలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం గ్రామ ఇంచార్జులు చల్లా చక్రపాణి, పోతు కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ఏరుకొండ శంకర్, ప్రధాన కార్యదర్శులు చాడ రాంరెడ్డి, పిట్టల నరేష్, ఉపాధ్యక్షుడు మామిడి రవి, సహాయ కార్యదర్శి గుండా ప్రవీణ్, కోశాధికారి అలువాల భాస్కర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ని మరింత బలోపేతం చేస్తానన్నారు.అలాగే గ్రామ అనుబంధ కమిటీ ఎస్సీ, బీసీ, మైనార్టీ, మహిళా విభాగం కమిటీలు వేశారు ఈ కార్యక్రమంలో కళ్లెపు వంశీ, వంగాల తిరుపతి రెడ్డి, వేములపల్లి రవీందర్, సురేష్, కొమురయ్య,శానబోయిన ఆగయ్య, గండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వనీత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



జనగామ టౌన్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య)వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ మరియు వనితా క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి క్లబ్ ప్రాంతీయ చైర్మన్ ఆఫీసియల్ విసిట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ చైర్మన్ చెల్లోటి కళావతి హాజరైనారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జనగాం గ్రేటర్ అధ్యక్షుడు పడకండి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజన్ చైర్మన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అనూజా ల పెళ్లిరోజు సందర్భంగా మరియు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధంశెట్టి వరూధిని కుమారుడు వరుణ్ సందేశూ జన్మదిన సందర్భంగా జనగామ లోని స్థానిక సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభ్యర్థన మేరకు పిల్లల బాత్రూంకు 10000/- రూపాయలు ఇవ్వడం జరిగింది, అలాగే ఒక నిరుపేద ఆర్య వైశ్యురాలుకి ఒక కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమనీ ఉద్దేశించి వనిత క్లబ్ గ్రేట్ జనగామ అధ్యక్షురాలు డాక్టర్ మద%శీ% శెట్టి వరూధిని మాట్లాడుతూ మా క్లబ్బులో ఎవరి పెళ్లి రోజు అయినా కానీ తప్పకుండా ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తుంటామని అదే విధంగా ఈరోజు కూడా మా జిల్లా అధ్యక్షుడు పెళ్లి రోజు మరియు మా కొడుకు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్ష కార్యదర్శులు పడకండి రవీందర్, గట్టు రాధాకృష్ణ, కౌకోటి రామారావు వనితా క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షురాలు మాదంశెట్టి వరూధిని, గంగిశెట్టి అనుజా, మడీశెట్టు కళావతి, కాపర్థీ శ్రీనివాస్ , మాధవి, తమ్మిషెట్టు మల్లికార్జున్ ప్రమీల, దరం నర్సయ్య విజయ, అరుగుల శ్రీనివాస్, చిన్నామల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో జీలుగు విత్తనాలు



**-50% శాతం సబ్సిడీ తో లభ్యం**

**-రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు**

కురవి,మే 23 మేజర్ న్యూస్ (సూర్య ):రైతులకు జీలుగు విత్తనాలు 50 శాతం సబ్సిడీ తో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని జీలుగు విత్తనాల సంచు లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతులు జీలుగు విత్తనాలను కురవి మండల కేంద్రంలో జీలుగు విత్తనాలు 50% సబ్సిడీలో ఆంధ్ర బ్యాంక్ ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ నందు 500 బస్తాలు, ఏఆర్ఎస్కే కురివి నందు 833 బస్తాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుండ్రాతిమడుగు నందు 334 బస్తాలు అందుబాటులో కలవు.ఈ జీలగ విత్తనాలను పొందడానికి సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర పట్టాదారు పాసుపుస్తకం ,ఆధార్ కార్డు సమర్పించి విధిగా కూపన్ పొందవలసిందిగా కోరారు. 30 కేజీల జీలుగా బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది కావున కురవి, తిరుమలాపురం, మొగిలిచర్ల , మోదుగుల గూడెం,కంచర్లగూడెం, నల్లెల రైతులందరూ ఆంధ్ర బ్యాంక్ ఫార్మర్స్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ నందు కందికొండ,సుదనపల్లి అయ్యగారిపల్లి, తట్టుపల్లి,నేరడ కి సంబంధించిన రైతులంతా ఏ .ఆర్ .ఎస్.కె. కురవి నందు మరియు బలపాల, రాజోలు, గుండ్రాతిమడుగు నారాయణ పురానికి సంబంధించిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుండ్రాతిమడుగు నందు జీలుగ విత్తనాలను ఒక్కొక్క దానికి రూ.2137.50 చెల్లించి 26.05.2025 (సోమవారం) నుండి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్యలో కొనుగోలు చేయవలసిందిగా తెలియజేశారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**నేదునూరి జ్యోతి**

**సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు**

హసన్పర్తి, మే 23, మేజర్ న్యూస్ (సూర్య).దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమజీవుల కార్మిక రైతు కూలీల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి జ్యోతి తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ రెండవ మహాసభ హాసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతుందని,26వ తేదీన హాసన్ పర్తిలో జరిగే ప్రజా ప్రదర్శన బహిరంగ సభ కు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తక్కల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో దోమ రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం భూస్వామ్యం ఫాసిజం రాజ్యమేలుతుందని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కగార్ ఆపరేషన్ పేరుతో చత్తీస్గడ్ లో విప్లవ కారులను ఎన్కౌంటర్ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ.. హాసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని, హసన్పర్తిలో వంద పడకల ప్రాంతీయ వైద్యశాలను ఏర్పాటు చేయాలని, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలను, నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హాసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, వంగపాడు గ్రామ శాఖ కార్యదర్శి దోమ రాకేష్ సహాయ కార్యదర్శులు దోమ మధున, మంద జ్యోతి, దాసు, మంద రమేష్, సంగీ అనిల్, పసుల శ్రీనివాస్, దోమ సరోజ, మంద స్వరూప, దోమ భారతి, దోమ రజిత, మంద సుధాకర్, దోమ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. సమావేశమునకు ముందు మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు ముగింపు.



కొత్తగూడ మే 23 (మేజర్ న్యూస్ (సూర్య )మహబూబాబాద్ డివిజన్ లోని ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సీయల్ స్కూల్ )కొత్తగూడ నందు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్లు...



నడి కూడ మే 23 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలం తహసీల్దార్ కార్యాలయం లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ%శీ% తరుపున మర్యాద పూర్వకంగా డూప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గడ్డం సర్వేశం. ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్. మరియు రేషన్ డీలర్లు దుప్పటి కిష్టయ్య. సుమన్. చిదిరిక సుమలత. రమేష్. అరుణ్ కుమార్. రమేష్. పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం...



గార్ల, మే 23 మేజర్ న్యూస్ (సూర్య):-నూతన వధూవరులను ఆశీర్వధించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు చింతల కోటేష్- త్రివేణి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, గోపాలపురం గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు కుర్రి హనుమంతరావు, పోలంపల్లి బిక్షపతి, గోసు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు






## ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడే-.... వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కళ్లపెల్లి రవీందర్ రావు

పాలకుర్తి మే 23 మేజర్ న్యూస్ (సూర్య)ప్రస్తుత సమాజాన్ని మార్పు చేసే గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు మార్గదర్శకుడై ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి లో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించబడుతున్న ఐదు రోజుల ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమానికి రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బాగుపడినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎంతోమంది మేధావులు,నాయకులు, గొప్పవారు అందరు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అని కొనియాడారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రేమతో విద్యార్థుల మనసును గెలుచుకున్నప్పుడే ఉన్నతమైన వ్యక్తులుగా ఎదిగి వారు గమ్యాన్ని చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 35 ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 100 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. 8 మంది రిసోర్స్ పర్సన్స్ తెలుగు, గణితం, ఇంగ్లీషు విజ్ఞాన శాస్త్రాలలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి పోదుగంటి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమాన్ని కూడా విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేయడానికి కృషి చేయాలని, తల్లిదండ్రులను గ్రామ ప్రజా ప్రతినిధులను, యువకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల ఉచిత స్కూల్ యూనిఫార్మ్, వారానికి మూడు కోడిగుడ్లతో పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందించి. మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ శిక్షకులుగా సూర్య ప్రకాష్, శేషగిరిరావు, ప్రణయ్, శ్రీనివాస్, ఏకాంబరం, క్రాంతి కుమార్, రమేష్, ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్,దోకూరు రాములు, తండ మల్లయ్య, వెంకటేశ్వరరావ, శైలజ, సరళ, ఎంఆర్సి సిబ్బంది రమేష్, అరుణ కిషన్ సరేష్, సునీత, సాంబయ్య, ,మల్లేష్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా బక్రీద్ పండుగను జరుపుకోవాలి



జనగామ టౌన్ మే 23మేజర్ న్యూస్ (సూర్య):-జనగామ ముస్లింలు ఎవరు కూడా ఆవు మరియు ఆవులలో తక్కువ వయసు కలిగిన వాటిని వధించి బక్రీద్ పండుగను జరుపుకోవద్దని జనగామ జిల్లా ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ జనగామ జిల్లా ముస్లిం సోదరీ సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఆవు బలి నిషేధ చట్టం అమల్లో ఉన్నందున ముస్లిం సోదరులందరూ కూడా చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రభుత్వం విధించిన చట్టంలోని నిబంధనల ప్రకారం , ఆవు మాంసాన్ని విక్రయించిన,కొనుగోలు చేసిన, వధించిన చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి మరో మతం పూజించే జంతువులను వధించి వారి మనోభావాలను దెబ్బతీయ వద్దని కోరారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం డెవలప్మెంట్ జనగామ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

## ఎరువులు విత్తనాల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినపోలీసులు విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఏఈ ఓ యాస్మిన్,ఎస్సై రమేష్ బాబు....



నెల్లికుదురు మే23 మేజర్ న్యూస్(సూర్య) ఎరువులు విత్తనాలు మందులదుకాణాలలో ఎక్స్పైరీ డేట్ చూసి విక్రయించాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలపైమండల వ్యవసాయ అధికారిణీ యాస్మిన్ తో కలిసిఎస్సై రమేష్ బాబు ఆకస్మికతనిఖి నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలనుఅమ్మడం లాంటివి జరిగితే దుకాణాలను మూసివేయడం జరుగుతుందని, అదేవిధంగావిత్తనాలనుఎరువులు మందులను ఎక్స్పైరీ డేట్ చూసిరైతులకు అమ్మాలని సూచించారు. రైతులువిత్తనాలు తీసుకునే సమయంలో రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలనిఅన్నారు.నియమనిబంధనలు పాటిస్తూ, రైతులకు సేవలంది ఇవ్వాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం తదితరులు ఉన్నారు.

## నూతన తహసీల్దార్ ని కలిసినజాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్



నెల్లికుదురుమే 23 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో నూతనతాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన చందా నరేష్ ని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి సత్కరించారు.తహసిల్దార్ని కలిసిన వారిలో అద్దంకి యువసేన మండల అధ్యక్షులుబాణాల సంజీవ,గార అమీన్,బాణాల వీరన్న,బింగి సురేష్ తదితరులు ఉన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న పోలేపల్లి నాగలక్ష్మి



హసన్పర్తి, మే 23, మేజర్ న్యూస్ (సూర్య).గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేటకు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి, తండ్రి (పోలేపల్లి రాజు) పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని యం.జె.పి వ్యాయామ ఉపాధ్యాయుడు (కోచ్) పంజాల జగదీష్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నడికుడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...







## వ్యవసాయ పంటల సాగుపై రైతులకు అవగాహన..

నడికుడ మే 23 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండల రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా". మధు"మరియు డా". హరి ఆధ్వర్వంలో శుక్రవారం "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు"అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది రైతులను ఉద్దేశించి వారు 6 అంశాల పైన ముఖ్యంగా మాట్లడటం జరిగింది. వాటిలో. తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. . అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి.. రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి. సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి. వ్యవసాయానికియూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్లత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడవలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాదారపు. రామకృష్ణ, జోరు ప్రశాంత్, కిన్నెర చికిత, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మరియు రైతు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# అకాల వర్షం అన్నదాత ఆగం





## అలసత్వం వహిస్తున్న కొనుగోలు కేంద్రాలు పట్టించుకోని అధికారులు

ఆత్మకూరు మే 23, మేజర్ న్యూస్ (సూర్య):అకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆత్మకూరు మండలంలోని పలుచోట్ల భారీ వర్షం కురవడంతో అన్నదాతలకు తీరని నష్టాన్ని కలిగించింది. కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి పోసిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పంటకు ప్రతిఫలం వస్తుందనుకున్న సమయంలోనే ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులకు తీరని శోకం మిగిలింది. రైతులు మరింత అప్పుల ఊబిలోకి కూరుకు పోయే పరిస్థితి ఎదురైయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్లే తమ పంట తడిసి ముద్దయిందని కొనుగోలు కేంద్రాల వైపు అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం ఉంచాలి



జనగామ జిల్లా టౌన్ మే 23(సూర్య ):-జనగామ జిల్లా నర్మెట్ట మండలం లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు.. మండలం లోని వెల్దండ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ( వేసవి శిబిరాన్ని) రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జి .ఉషారాణి ,జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , వయోజన విద్య సమన్వయ కర్త విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య మరియు సమ్మర్ క్యాంపు ఇన్చార్జ్ అంజిరెడ్డి శుక్రవారం రోజు సందర్శించారు..ప్రతి విద్యార్థి వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు. నర్మెట్ట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న 5 రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాలను అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య పర్యవేక్షించారు..ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంచాలని అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు.. జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలాంటి వారని వారిపైనే ప్రభుత్వ పాఠశాలలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు.. ఈ సందర్భంగా 2025.26 విద్యా సంవత్సర ప్రభుత్వ నూతన పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాద్యాయులకి అందించారు.. ఈ విద్యా సంవత్సరం కి సంబంధించిన స్కూల్ యూనిఫామ్స్ ను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పెద్దవంగర, మే 23, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్- శ్రీ దివ్య వివాహం పెద్దవంగర సాయి గార్డెన్ లో జరగగా ఈ వివాహ వేడుకకి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సంజయ్, యూత్ సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణకోటి జీవులకు చెట్లే ఆధారం.





**జిల్లా పశు సంవర్ధక శాఖ జె.డి డాక్టర్ కలకోట్ల విజయభాస్కర్. పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం.**

హసన్‌పర్తి, మే 23, మేజర్ న్యూస్ (సూర్య).అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కలకొట్ల విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు పశువులకు పక్షులకు ప్రాణకోటి జీవులకు చెట్లే జీవనాధారం అని అన్నారు. వేప, రావి ఉసిరి మర్రి నేరేడు, పండ్ల మొక్కలు నాటించడం జరిగిందని వన ప్రేమికుడు సమ్మయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాటిన ఈ మొక్కలు ఏపుగా పెరిగి చెట్లుగా మారి మంచి వాతావరణం గాలి నీడ ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కలకొట్ల విజయభాస్కర్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న జీవజాతి పరిరక్షణకు పాటుపడి పర్యావరణం పరిక్షిస్తూ భూమిపై జీవవైవిద్యాన్ని కాపాడుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడుతున్న సమ్మయ్య మొక్కలు నాటి చెట్లను పెంచడం, ప్రశంస పత్రంలు అవార్డులు పొందడం అభినందనీయం అన్నారు. అంతేకాదు పశుసంవర్ధక శాఖకు అనుసంధానంగా 35 సంవత్సరముల నుండి ప్రైవేట్ వెటర్నరీ వాలంటరీ వర్కర్ గోపాలమిత్రగా విధులు నిర్వహించడం. తన కుటుంబమును పోషించడం మొక్కలు నాటి చెట్లను పెంచడం గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. వీరి సేవలు దేశానికి ఆదర్శనీయమని సమ్మయ్యను అభినందించి, శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.వినయ్ సూపర్డెంట్ సత్రం ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బి.హరి, వీడివో ఎన్. శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్ హమీద్, రికార్డు అసిస్టెంట్ వి.రాజేంద్రన్, టైపిస్టు సయ్యద్ సాకీర్, కే.వేణు, ఆఫీస్ సబార్డినేట్ జి.శ్రీనివాస్, డి.రమేష్ తదితరు పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు





తరిగొప్పుల మే 23 మేజర్ న్యూస్ సూర్య విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, పారదర్శకంగా వ్యవహరించాలని తహసీల్దార్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం, మండల కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ రాజరాజేశ్వరీ సీడ్స్ ,ఫర్టిసైడ్స్ , ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, తహసీల్దార్ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు.రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు.లిలిఈ మేరకు రైతు పండుగ రాజు, స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ రాజరాజేశ్వరీ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, ఒక్కొక్క ప్యాకెట్ రూ. 900, రూ. కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు తహసీల్దార్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు ఈ పరిశీలనలో ఇంచార్జ్ తహశీల్దార్ రామారావు వెంట మండల వ్యవసాయ అధికారి మనోహిత్ విక్రమ రావు, శ్రీదేవి పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల నాయకులు



దేవరుప్పుల మే 23 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని పెద్దతండా గ్రామానికి చెందిన గుగులోత్ రవి - భాగ్య నాయక్ దంపతుల కూతురు శ్రావణి - సందీప్ ల వివాహం శుక్రవారం తమ స్వగృహము నందు నిర్వహించగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి స్థానిక తాజా మాజీ సర్పంచ్ గుగులోత్ కోక్యా నాయక్ ఎంపీటీసీ ఆశాజ్యోతి భగవాన్ మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సంపత్ నాయకులు బానోత్ రాజన్న సంతోష్ గూగులోత్ పవన్ చిన్న చంద్రబాను భాషా సంతోష్ పార్టీ కార్యకర్తలు తదితరులు.

### నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలి.

**-ప్రతి దుకాణం లో సి సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.**

**-రాధాకృష్ణ ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన**

**-మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య :**





కురవి,మే 23 మేజర్ న్యూస్ (సూర్య ):రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రాయించాలని, ప్రతి దుకాణం లో సి సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య,కురవి ఎస్సై గంద్రాతి సతీష్ లు ఎరవుల దుకాణాల యాజమాన్యానికి సూచించారు. శు క్రవారం మండల కేంద్రంలో నేరడ చీమలతండా వాసి రాధాకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాధాకృష్ణ పర్టిలైజర్స్ పెస్టిసైడ్ సీడ్స్ షాప్ ను మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సై సతీష్ లు ప్రారంభించారు. యజమాని గోపి చంద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోత్ రవినాయక్, మాజీ సర్పంచ్ లు గుగులోత్ నెహ్రూ, భూక్యాహచ్య, కోటేష్, కిషన్,సాయి ఎరువుల దుకాణం యజమాని నూతక్కి రఘుపతి, స్రవంతి ఎరువుల దుకాణం యజమాని నల్లపు రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయులకు షీ టీం, భరోసా, సైబర్ నేరాలపై అవగాహన......








మహబూబాబాద్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య)ఏకశిల హెూలీ ఏంజెల్స్ స్కూల్ లో జరిగేటటువంటి ఉపాధ్యాయ ట్రైనింగ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు షీ టీం, భరోస, సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా షీ టీం ఎస్ఐ సునంద,సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షి టిం ఎస్ ఐ సునంద మాట్లాడుతూనేరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించేలా వారిని తీర్చిదిద్దాలని, విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండడం, మంచి నడవడికతో జాగ్రత్తగా మేలగడం వలన వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని,సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలనీ వివరించారు.సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.మనకు తెలియని నెంబర్ ల నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలనితెలిపారు. ప్రభుత్వ రంగ పాఠశాలల లో ఎలాంటి ర్యాగింగ్ చర్యలకు పాల్గొనకుండా చూడాలని కోరారు.షీ టీం మొబైల్ నెంబర్, వాట్సాప్ నెంబర్ 871 2656 935 కు ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థినిలకు సమస్యలు ఎదురైనప్పుడు వారిని షీ టీం ను సంప్రదించేలా చేయాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని పేర్కొన్నారు.ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరు టిసేఫ్ (ట్రావెల్స్ సేఫ్)యాప్ ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ జోష్ణ,భరోసా స్టాఫ్ జయశ్రీ,రేణుక,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మహిళ కానిస్టేబుల్ సుప్రజ,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రమేష్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా పై ఉక్కుపాదం...!



**-75000 రూపాయిలు విలువ గల 1.5 కేజీల గంజాయి స్వాధీనం.**

**-ముగ్గురు వ్యక్తులు రిమాండ్ కి తరలింపు**

**-మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య**

కురవి,మే 23 మేజర్ న్యూస్ (సూర్య ):మాదక ద్రవ్యల గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతామని మహబూబాబాద్ రూరల్ సీఐ పంజల సర్వయ్య పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు...గంజాయి మహమ్మరి వాళ్ళ యువత మత్తుకు బానిస అయి కుటుంబాలను రోడ్డు నా పడేస్తుందని అన్నారు.కురవి పిఎస్సై జీ.వి కృష్ణా రెడ్డి, పోలీస్ సిబ్బంది తో ప్రభుత్వ ఆసుపత్రి, కురవి వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పల్సర్ ద్విచక్ర వాహనం పై వస్తు అనుమానం గా కనపడటం తో వారి దగ్గర వున్న బ్యాగ్ చెక్ చేయగా 1.5 %ఖ+% గంజాయి ఉండి పట్టుబడ్డారు. ఇట్టి గంజాయి విలువ 75,000 రూపాయిలు ఉంటుంది. గంజాయి తో పట్టుబడ్డ వ్యక్తులు మొగిలిచర్ల గ్రామానికి చెందిన జీ.చందు, ఎస్.నాగరాజు మరియు జీ.ఉపేందర్. వీరి దగ్గర నుండి పల్సర్ బైక్, 03 సెల్ ఫోన్స్ మరియు పట్టుబడ్డ గంజాయి ని స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడమైంది. దీని వెనుక ఉన్న మిగతా వారి గురించి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. గంజాయి ని పట్టుకొన్న పిఎస్సై జీ.వి. కృష్ణ రెడ్డి ని మరియు పోలీస్ సిబ్బందిని అభినందించారు.ఈ సమావేశంలో కురవి ఎస్సై సతీష్,హెచ్ సి వెంకటయ్య, శ్రీనివాస్,కానిస్టేబుల్ వీరన్న, రమేష్ ఉన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి





పెద్దవంగర ,మే 23, (సూర్య న్యూస్)మండలంలోని కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన రాసాల సోంమల్లు యాదవ్-శోభ దంపతుల ఏకైక పుత్రుడు ఉపేందర్ యాదవ్-మమత దంపతుల వివాహం మహోత్సవం వావిలాల గ్రామం శ్రీ హాస ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం జౌసలి తండాలో జరిగిన పెళ్లి వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పాడిశెట్టి సైదులు, దాసరి శ్రీనివాస్, బీసు హరి కృష్ణ, తదితరులు ఉన్నారు.

## తండావాసులు అప్రమత్తంగా ఉండాలి. -సిరోల్ తహసీల్దార్ పున్నంచందర్.



కురవి,మే 23 మేజర్ న్యూస్ (సూర్య ):సిరోలు మండలం మన్నెగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో గల మొద్దు గడ్డ తండా, దుబ్బ తండా,ఆకేరు వాగు పరివాహక నివాస గృహాల వాసులు అప్రమత్తం గా ఉండాలని సిరోల్ తహసీల్దార్ పున్నంచందర్ సూచించారు.శుక్రవారం మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశాలమేరకు అకేరు పరివాహక ప్రాంతంలోని తండా వాసులను కలిసి మాట్లాడి, అకేరు వాగు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సిరోలు మండలం మన్నెగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో గల, మొదుగుగడ్డ తండా దుబ్బ తండా ఆకేరు వాగు పరివాహక నివాస గృహాలను నిర్వాసితులు జాగ్రత్త గా ఉండాలని సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు బంగాళాఖాతంలో, అరేబియా సముద్రంలో వాయుగుండం ఏర్పడినందున వర్ష సూచన అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పలు జాగ్రత్తలు సూచించారు.తండా నివాసితులకు అప్రమత్తం చేయుటకు, తగు సూచనలు జారీ చేశారు.

# విలువలతో కూడిన విద్యను అందించడమే వృత్యంతర శిక్షణ లక్ష్యం....




## ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్

మహబూబాబాద్ మే 23 మేజర్ న్యూస్ (సూర్య) నాలుగవ రోజు ఉపాధ్యాయుల వృత్యంత శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్సీ రవీందర్ రావు పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, పి.డి లను ఉద్దేశించి పాఠశాలలు సమాజ నిర్మాతలని, అందముగా ఆకర్షనీయంగా ఉండాలని, విద్యార్థుల అంతిమ లక్ష్యం మార్కులు మాత్రమే కాదని, విద్యార్థులకు విలువలు నేర్పలని సూచించినారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజులు నిర్వహించబడే శిక్షణలో ఉపాధ్యాయులు ఆయా తరగతికి సంబంధించిన విషయ పరిజ్ఞానం, బోధనా మెలకువలు , డిజిటల్ వనరుల నియోగం, ఐ ఎఫ్ బి డిజిటల్ బోర్డు, కృత్రిమ మేధ ,బోధన అభ్యసనము, మదింపు,సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎలానో ఈ శిక్షణ ద్వారా నేర్చుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభావ వంతమైన తరగతి గదులను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఆయా విషయాలలో నిర్దేశించబడిన విద్యా ప్రమాణాల సాధనకు ఉపాధ్యాయుడు అన్ని రకాలుగా సంసిద్ధతను కలిగి ఉండి , బోధనాభ్యాసన సామాగ్రిని, వివిధ రకాల ప్రణాళికలను తయారుచేసుకొని రాబోయే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్యను అందించుటకు ఉపాధ్యాయులందరూ కంకణ బద్దులై,వృత్తి నిబద్ధతతో పని చేయాలని , గుణాత్మక విద్యాసాధనను ఒక నిరంతర కార్యక్రమంగా ఉద్యమస్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్లాలని అందుకు ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఒక కార్య సాధకుని వలె బోధనాభ్యసన కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని ఉద్భాటించారు.

నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించుటకు ఎస్ ఎస్ సి ఈ ఆర్ టి నుండి రాష్ట్ర పరిశీలకులుగా స్టేట్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, డి వెంకటేశ్వర్లు, సోషల్ ఎస్ ఆర్ పి, బందర్ రమేష్,మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్ ఎక్స్పర్ట్, జాతీయ ఐసీటీ ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ రవికుమార్ కోల ఐసీటీ టూల్స్ ని వినియోగించి విద్యార్థులకు ఏ విధంగా అత్యుత్తమ బోధన చేయవచ్చు ఉపాధ్యాయుల శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను వచ్చే విద్యా సంవత్సరంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, బోధన నైపుణ్యాలను తరగతి గదిలో మేలవించి పిల్లలకు నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధనలో ఉపాధ్యాయులు నిరంతరం కృషిచేసి మహబూబాబాద్ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించుటలో కంకణ బద్దులు కావాలని సంయుక్తంగా కోరారు.

ఈ కార్యక్రమం లో స్వచ్ఛ చైర్మన్ నాగవాణి,షీ టీం ఎస్ఐ సునంద, సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ పాల్గొని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏ జి సి శ్రీరాములు,డీఎస్ఓ బి.అప్పారావు, క్వాలిటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్,ఏ ఎస్ సి సంతోష్, సతీష్ ప్రవీణ్,రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## భూటాన్ బౌద్ధ క్షేత్రంలో ధనశ్రీ కళా ప్రదర్శన



భీమదేవరపల్లి, మే 23(మేజర్ న్యూస్ సూర్య):భరత నాట్యంలో చిన్నారి ధనశ్రీ తన కళాత్మకతతో దేశ విదేశాల్లో ప్రేక్షకులను అలరిస్తోంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి, రాజు దంపతుల కుమార్తె ధనశ్రీ భూటాన్ రాజధాని తింపు నగరంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రంలో గురువారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తన కూచిపూడి నాట్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుందే అరుణ రాజ్ కుమార్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన ధనశ్రీ ఇప్పటికే భారతదేశంలోని అనేక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో నాట్య ప్రదర్శనలు ఇచ్చి అనేక అవార్డులను గెలుచుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో భూటాన్ లోని బౌద్ధాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారి ధనశ్రీ ప్రదర్శనకు మెచ్చిన ఆలయ ప్రధాన అర్చకులు "బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు" ను అందించారు. ఈ సందర్భంగా గురువు అరుణ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ధనశ్రీ నాట్య ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందాలని ఆకాంక్షించారు. ధనశ్రీ భూటాన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల ముల్కనూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అవేవా, ఎఫ్.బి.హెచ్.హెచ్ సహకారంతో నిరుపేదలకు, ఒంటరి మహిళలకు చేయూత



కాజీపేట మే 23 మేజర్ న్యూస్ (సూర్య) (ఎఫ్ బి హెచ్ హెచ్ ఎస్) ఫ్రెండ్స్ బిగినింగ్ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ చైర్మన్ భోగి మహేందర్ హైదరాబాద్ కు సంబంధించిన అవేవా సాఫ్ట్వేర్ సంస్థ ద్వారా కొంతమంది నిరుపేద కుటుంబాలకు 25 కిలోల సన్న బియ్యంతో పాటు నెలకు సరిపడా వంట సరుకులను మరియు 10 మంది ఒంటరి మహిళలకు స్వశక్తితో బ్రతకడానికి కుట్టు మిషన్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవేవా సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు సచిన్ కుల్కర్ని, మధు దేవర్శెట్టి, కిషోర్ గుడిశాల, బైరి వెంకటేశ్వర్లు, జయకాంత్ కుప్పుస్వామి, టీనా బీరం, మహమ్మద్ లియాస్ పాల్గొనగా, ఎఫ్బిహెచ్ఎస్ ఫ్రెండ్స్ బిగినింగ్ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ భోగి మహేందర్ తో పాటు సభ్యులు హరీష్, విజయ్, సాంబరాజు, రఫీ, మనోజ్ తదితరులు పాల్గొని పేద మహిళలకు అండగా నిలిచారు.

# మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు...

**హుండీ ఆదాయం “82355” రూ**



పరకాల రూరల్ మే 23 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం హుండీ లెక్కింపు ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్ .ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య. ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయంలో ఉదయం 8 గంటల నుండి భక్తులచే హుండీల లెక్కింపు నిర్వహించగా 823 55 రూపాయలు రావడం జరిగింది. విజయవంతంగా హనుమాన్ మాలాదరణ మరియు హనుమాన్ జయంతి విజయవంతంగా భక్తుల ఆదరాభిమానాలతో జరిగినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆలయ చైర్మన్ అమీర్ మహేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

# కాలువలో పడిన వ్యక్తిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది





మహబూబాబాద్, మే 23,మేజర్ న్యూస్ (సూర్య ):మురికి కాలువలో పడిన వ్యక్తిని అగ్నిమాపక సిబ్బంది కాపాడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు జరిగింది.గుర్తు తెలియని వ్యక్తి కాలువలో పడ్డాడాని ఫోన్ రావడం అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసి వెంటనే 108 అంబులెన్స్లో హాస్పటల్ కు పంపారు. సిబ్బంది ఎస్ఎఫ్ఓ వీరేష్,ఎల్ ఎఫ్ రవీందర్,డిఓ పి షఫీ,ఎఫ్ ఎం వెంకన్న, రహీం లు ఉన్నారు

# ఆశ్రయం, హ్యాండ్ అఫ్ హోప్ ఆధ్వర్యంలో కుందారంలో ఉచిత వైద్య శిబిరం




**- 618 మందికి ఉచిత వైద్య పరీక్షలు**
**- 219 మంది కంటి పరీక్షలు**
**- 70 మందికి కంటి అద్దాలు పంపిణీ**
**- 109 మందికి దంత పరీక్షలు**

జనగామ, టౌన్ మే 23మేజర్ న్యూస్ (సూర్య):-ఆశ్రయం - హ్యాండ్ అఫ్ హోప్ హైదరాబాద్ వారి టీం లీడర్ జంగ జయరాజు ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్ట్ సంఘం కుందారం స్థానిక కాపరి రెవరెండ్ పి.విలియం సమన్వయంతో ఉచిత మెడికల్ క్యాంపు జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో మొత్తం 618 మందికి డాక్టర్లు భరత్, ప్రియా హర్ష, దేవసహాయం, దంత వైద్యులు డాక్టర్ మనోజ్ఞ, కంటి వైద్య నిపుణుడు శ్రీధర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 219 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 70 మందికి కంటి అద్దాలు అందజేశారు. 109 మందికి దంత పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ కుసుమ, ఎక్స్ - రే టెక్నీషియన్ సనా బేగం, శామ్యూల్, రాకేష్, రవి, సామ్ కంచి, పాస్టర్ కుమార్, స్థానిక సంఘ పెద్దలు ఎస్.ఇస్సాక్, పి.బిక్షపతి, ఎస్.కృష్ణ, పి.జితేందర్, సిహెచ్.వెంకటేష్, పి.ఎల్లయ్య, పి.సోమయ్య, ఏ.యాదగిరి, సిహెచ్.నర్సెల్లయ్య, బి.బిక్షపతి, సిహెచ్.చంద్రయ్య, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన ఎడ్ల నరేష్



మంగపేట, మే 23, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బోడ ప్రవీణ్ తండ్రి బోడ ఎర్ర సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం జరిగిన దశ దిన కర్మలకు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్ హాజరై 25కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచంధర్ , ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు , ఐఎన్ టిసి మండల అధ్యక్షులు పూల్లూరి, తిరుపతి మరియు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పసరకాని నాగార్జున, మద్దెల ప్రవీణ్, కస్పా ముకుందాం, బూర్గుల సతీష్, గద్దల సాయి, బిల్ పాటి నరేష్ , మూగల చంటి, రాము, లక్ష్మణ్ మురళి, మరియు సీనయర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి పాత్రికేయుడికి ఆర్థిక సహాయం



మంగపేట, మే 19, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పాత్రికేయుడు బోడ ప్రవీణ్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం జరిగిన దశ దిన కర్మలకు మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సభ్యులు హాజరై ప్రవీణ్ ని పరామర్శించారు. అనంతరం ఆయనతో మాట్లాడి మనోధైర్యంగా ఉండాలని తెలిపి, 25 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కటుకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షులు చెట్టుపల్లి స్నేహ కుమార్, ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్ రెడ్డి, జానపట్ల జయరాజు, అజరుద్దీన్, సురేందర్, మైప శంకర్, ఉగ్గుమల్ల గణేష్, గడ్డం ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.